COMMISSIONER OF COLLEGIATE EDUCATION
GOVERNMENT OF ANDHRA PRADESH
**GOVERNMENT DEGREE COLLEGE – RAJAMPETA**

**ANNAMAYYA DT.**



# NEWS LETTER

GOVERNMENT DEGREE COLLEGE

RAJAMPETA

JANUARY
2025

NEWS LETTER **TELUGU** FOR THE MONTH OF JANUARY-2025

"NEWS PAPERS  ARE THE WORLD'S MIRRORS"



**డా.బి.పురుషోత్తమ్,** M.Sc., B.Ed., Ph.D.

**ప్రిన్సిపాల్**




**కళాశాల అధ్యాపక సిబ్బంది**

# విషయ సూచిక

## సంపాదక వర్గం

డా.బి.పురుషోత్తం,
ప్రిన్సిపాల్,
ప్రధాన సంపాదకులు.

యమ్.జయచంద్ర బాబు,
IQAC కోఆర్డినేటర్, గణితం ఉపన్యాసకులు.

శ్రీ చాన్ బాష,
ఆంగ్లోపన్యాసకులు,
ఆంగ్ల సంచిక సంపాదకులు.

శ్రీ బి.నాగరాజ,
అధ్యాపకులు, తెలుగు విభాగం.
తెలుగు సంచిక సంపాదకులు.

శ్రీ నరేష్ బెహేరా,
అధ్యాపకులు, కంప్యూటర్ విభాగం,
శిరీష 1st BCom(C.A.)
విద్యార్థి కన్వీనర్

| నెల | సంవత్సరం |
|---|---|
| జనవరి | 2025 |
| **Contents** | **Page No:** |
| 1.సిబ్బంది విజయాలు (అవార్డులు మరియు విజయాలు) | - |
| 2.విద్యార్థుల విజయాలు (అవార్డులు మరియు విజయాలు) | - |
| 3.ప్రజా సంబంధ విశేషాలు (తరగతి యేతర) | 05 |
| 4.విషయ విభాగ వార్తలు | 09 |
| 5.క్రీడలు మరియు NCC సంబంధ కార్యకలాపాలు | 11 |
| 6. పత్రికా ప్రచురణ వార్తలు | - |
| 7.సాహిత్య విభాగం | 12 |

## జనవరి నెలలో జరిగే అన్ని ఈవెంట్‌ల గురించి ప్రిన్సిపాల్ సంక్షిప్త అవలోకనం



డా.బి.పురుషోత్తమ్

M.Sc., B.Ed., Ph.D.

ప్రిన్సిపాల్

**ప్రిన్సిపాల్ డెస్క్ నుండి (అన్ని ఈవెంట్ ల సంక్షిప్త అవలోకనం) :**

**2025 జనవరి** నెలలో మా కళాశాల పాఠ్యాంశాలలో ప్రగతిశీలత, పాఠ్యేతర అంశాల పట్ల విస్తృతమైన కృషికి, కళాశాల అభివృద్ధికి నేను మా సిబ్బంది ప్రతినెలా సానుకూలంగా ఆలోచిస్తామని ఆశిస్తున్నాను. సిబ్బంది మరియు విద్యార్థులు సాధించిన విజయాలు ఈ న్యూస్ లెటర్ ఎడిషన్ లో చేర్చబడ్డాయి.

| జనవరి – 14 | జనవరి - 25 |
|---|---|
|  |  |
| సంక్రాంతి పండుగ | జాతీయ ఓటర్ల దినోత్సవం |

# 3.ప్రజాసంబంధ విశేషాలు మరియు తరగతి యేతర విశేషాలు

## 25-01-2025 సబ్ కలెక్టర్ చేతుల మీదుగా పతకాలు అందుకున్న డిగ్రీ విద్యార్థులు













ఈ నెల 1వ తేదీన సబ్ కలెక్టర్ నైదియ దేవి చేతుల మీదుగా కళాశాల విద్యార్థులు పతకాలు అందుకున్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం, సబ్ కలెక్టర్ కార్యాలయం మరియు మండల రెవెన్యూ కార్యాలయం ఆదేశాల మేరకు కళాశాలలో "భారత ప్రజాస్వామ్యమును మెరుగు పరచడంలో విద్యార్థుల పాత్ర" అనే అంశం పై నిర్వహించిన వ్యాస రచన, వక్తృత్వ పోటీలలో కళాశాలకు చెందిన విద్యార్థులు పి.కీర్తన( 2nd బి.యస్.సి., జువాలజి), డి.శ్రావణి(2nd బి.యస్.సి.,బోటని) లు ప్రథమ స్థానంలో, యం.మహేష్(బి.కామ్., సి.ఎ.), పి.కీర్తన( 2nd బి.యస్.సి., జువాలజీ) లు ద్వితీయ స్థానంలో నిలువగా, షేక్.నాజియా( 2nd బి.యస్.సి., మాథమాటిక్స్), రెండు విభాగాల్లో తృతీయ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా వీరు రాజంపేట సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ నైదియా దేవి చేతుల మీదుగా పతకాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది వైస్ ప్రిన్సిపాల్ యన్.వెంకట నరసయ్య, వి.పార్వతి, బి.నాగరాజ, యస్.సుబ్బ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.



## 04-01-2025 సిబ్బంది సమావేశం







జనవరి నాలుగవ తేది ప్రిన్సిపాల్ డా.పురుషోత్తమ్ గారు కళాశాల సిబ్బంది తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గతనెలలో జరిగిన అభివృద్ధి పనుల గురించి, ఇంటర్నల్ పరీక్షల నిర్వహణ గురించి చర్చించారు.

## 22-01-2025 చాట్ బోట్ పై సిబ్బందికి అవగాహనా కార్యక్రమం




సిబ్బంది తరగతుల నిర్వహణ అప్లోడ్ కు సంబంధించిన వెబ్సైటు చాట్ బోట్ పై కళాశాల సిబ్బందికి అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కమీషనరేట్ వెబ్సైటు నందు తరగతులను ఎ విధంగా అప్లోడ్ చేయవలెనో అధ్యాపకులు నరేష్ బెహెర గారు, బి.సుజాత గారు వివరించారు.

# 15-08-2024   ఘనంగా గణతంత్ర వేడుకలు



76వ గణతంత్ర వేడుకలను కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా.పురుషోత్తమ్ గారు ఒక నూతన సంప్రదాయానికి తెర తీశారు. ఈ ఏడు ఉద్యోగ విరమణ చేస్తున్న కళాశాల సిబ్బంది బి.ఆదినారాయణ గారు, సి.విజయభాస్కర్ గారు, యస్.మహబూబ్ బాషా గారి చేతుల మీదుగా జెండాను ఆవిష్కరింప జేశారు. తదనంతరం వారు విద్యార్థులకు వారి దివ్య సందేశాన్ని అందజేశారు. ఈ సందర్భంగా యన్.సి.సి. విద్యార్థులు ప్రిన్సిపాల్ గారికి గౌరవ వందనం అందజేశారు. తదనంతరం కొందరు విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. తదనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు.









# 4.విషయ విభాగ వార్తలు

## (విషయ విభాగ కార్యకలాపాలు)




ఎ.పి.యస్.యస్.డి.సి., హిందూస్తాన్ కోకాకోలా బెవరజేస్ మరియు కళాశాల గ్రంథాలయ విభాగం అధ్వర్యంలో విద్యార్థుల్లో Skill building intiative అనే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కోకాకోలా సంస్థ ప్రతినిధులు ఖలీల్ బాషా, యం.సుజాత విద్యార్థులకు వివిధ నైపుణ్యాభివృద్ధి అంశాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది వైస్ ప్రిన్సిపాల్ కె.వెంకట నరసయ్య, గారు, శివయ్య గారు, వి.శివ లక్ష్మి గారు తదితరులు పాల్గొన్నారు.

## 03-01-2025 సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమం నిర్వహణ



మహిళా జ్యోతి, స్త్రీల జీవితాలకు ఒక గమ్యాన్ని ఏర్పరచిన గొప్ప దార్శనికురాలు సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమాన్ని కళాశాల మహిళా సాధికారతా విభాగం అధ్వర్యంలో జనవరి మూడవ తేదిన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల మహిళా సిబ్బంది స్థానిక మహిళా మణుల వద్దకు వెళ్లి సావిత్రిబాయి పూలే సేవలను గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది వి.పార్వతి గారు, ఒ.గీత గారు, వి.మాలతి గారు, బి.సుభాషిని గారు, స్.శివలక్ష్మి గారు మరియు విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.












# 5.క్రీడలు మరియు యస్.సి.సి., యస్.యస్.యస్. కార్యకలాపాలు

**26-01-2025** **ఫిజికల్ డైరెక్టర్ గారికి ప్రశంసా పత్రం అందజేత**

| | |
|---|---|
|  | గణతంత్ర దినోత్సవం సందర్భంగా కళాశాల ఫిజికల్ డైరెక్టర్ మేజర్ సి.విజయ భాస్కర్ గారిని సబ్ కలెక్టర్ నైదియా దేవి గారు ప్రశంసా పత్రం అందజేసి సత్కరించారు. జనవరి 26 2025 గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని యన్.సి.సి. క్యాడెట్ల గౌరవ వందనాన్ని స్వీకరించిన ఆమె ఆయనను గౌరవ సూచకంగా ఆయనను సత్కరించారు. |
| | |

## సాహిత్య విభాగం

# జాతీయ ఓటర్ల దినోత్సవం

(జనవరి-25-2025)



**యస్.సుబ్బ నరసింహులు**

**అధ్యాపకులు, రాజనీతి శాస్త్రం**

**ప్రాముఖ్యత**

భారత దేశంలో ప్రతి సంవత్సరం జనవరి 25 తేదిన న జాతీయ ఓటర్ల దినోత్సవంను జరుపుకుంటారు. ప్రతి సంవత్సరం ఈ రోజున ఓటు హక్కుపైనా, ప్రజాస్వామ్య వ్యవస్థ పైన ప్రజలు, విద్యార్థులకు అవగాహన కలిగించే విధంగా ఎన్నికల కమిషన్ కొన్ని ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తుంది.

**జాతీయ ఓటర్ల దినోత్సవం ఏర్పాటు**

2011 జనవరి 25 నుండి కమీషన్ ఫౌండేషన్ రోజును గుర్తించడం ప్రారంభమైంది. మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ అద్యక్షతన జరిగిన భారత కేంద్ర మంత్రిమండలి సమావేశంలో ఈ చట్టం అమలుకు ఆమోదం లభించిందని అప్పటి సమాచార, ప్రసార శాఖా మంత్రి అంబికా సోనే తెలిపారు. 18 సం వయసున్న కొత్త ఓటర్లు, ఎన్నికల రికార్డుల్లో పాల్గోనడానికి తక్కువ ఆసక్తిని చూపిస్తున్నా...! వారి నమోదు స్థాయి, కొన్ని సందర్భాల్లో 20 నుంచి 25 శాతానికి తగ్గిపోవడంతో సమస్యను సమర్ధవంతంగా పరిష్కరించేందుకు, దేశ వ్యాప్తంగా 8.5 లక్షల పోలింగ్ కేంద్రాలలో ప్రతి సంవత్సరం జనవరి 1 నాటికి 18 సంIIల వయస్సు వచ్చే అన్ని ఓటర్లు గుర్తించడానికి తీవ్ర ప్రయత్నాలు చేపట్టాలని భారత ఎన్నికల కమీషన్ ను నియమించింది.

**"ఓటర్ల ప్రతిజ్ఞ"**

**"భారత దేశ పౌరులు రయిన మేము,**
**ప్రజాస్వామ్యం పై విశ్వాసంలో,**
**మన దేశ ప్రజాస్వామ్య సాంప్రదాయాలను,**
**స్వేచ్ఛాయుతీ, నిష్పక్షపాత్, ప్రశాంత్**
**ఎన్నికల ప్రధాంతాన్ని నిలబెడతామనీ,**
**ఒత్తిడులు మతం , జాతి, కులం, వర్గం,**
**భాష లేదా ఎటువంటి ఒత్తిడులకు ప్రభావితం**
**కాకుండా ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేస్తామని**
**ఇందు మూలంగా పుంజ్ఞ చేస్తున్నాము"**